క్లుప్తంగా

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి



నందిపేట్(ఆర్మూర్): మతాలకతీతంగా పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలని నందిపేట ఎస్సై హరిబాబు సూచించారు. మండలంలోని కుద్వాన్‌పూర్ గ్రామంలో శనివారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. మండపాల వద్ద రాత్రి సమయాల్లో కాపలా ఉండాలన్నారు. అనంతరం యువజన సంఘాల సభ్యులు ఎస్సైని సన్మానించారు. నాయకులు, యువజన సంఘాల సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుత్పకు బస్సు నడపండి

మాక్లూర్: మండలంలోని గుత్పకు ఆర్టీసీ బస్సు నడపాలని గ్రామ మాజీ సర్పంచ్ గంట చిన్నయ్య కోరారు. ఈమేరకు శనివారం ఆయన వీడీసీ సభ్యులతో కలిసి ఆర్ఎం జాన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవటం వల్ల ప్రజలు ప్రయివేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారన్నారు. అధికారులు స్పందించి ఆర్మూర్ నుంచి గుత్పకు బస్సు నడపాలని కోరారు. నాయకులు నజీర్, పోశన్న, నర్సయ్య, పోశెట్టి ఉన్నారు.

అధికారులు అందుబాటులో ఉండాలి

పోతంగల్ (రుద్రూర్): రానున్న రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నందున మండల స్థాయి అధికారులు అందుబాటులో ఉండాలని పోతంగల్ తహసీల్దార్ మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వాతవరణ శాఖ జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించినందున విధులు నిర్వర్తిస్తున్న గ్రామంలో అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. 30నుంచి 60సెంటీమీటర్ల వరకు వర్షం కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

సమగ్ర విచారణ చేపట్టాలి


రుద్రూర్: రుద్రూర్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థి రక్షిత ఆత్మహత్యపై సమగ్ర విచారణ చేపట్టాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు నడిపింటి కార్తీక్ డిమాండ్ చేశారు. మండలంలోని అక్బర్‌నగర్‌లో శనివారం ఆయన మాట్లాడారు. బాధిత కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి రాకుండానే, ఆత్మహత్యకు కారణాలు తెలియకుండానే మృతదేహన్ని ఆస్పత్రికి తరలించడమేమిటని ప్రశ్నించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థి కుటుంబానికి రూ. 20లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయులను కేటాయించాలి



బోధన్‌రూరల్: సాలూర మండలంలోని హున్స జెడ్పీహెచ్ఎస్, ప్రైమరీ పాఠశాలలకు ఉపాధ్యాయులను కేటాయించాలని బోధన్ ఏఎంసీ వైస్ చైర్మన్ చీల శంకర్, హున్స గ్రామస్తులు కోరారు. ఈమేరకు వారు శనివారం పట్టణంలోని ఎంఈవో కార్యాలయ సిబ్బంది వినతిపత్రం అందించారు. డీఈవో దుర్గాప్రసాద్, ఇన్‌చార్జి ఎంఈవో నాగనాథ్‌లతో ఫోన్‌లో మాట్లాడి వారు పాఠశాలల సమస్యలను తెలియజేయగా వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. గ్రామస్తులు ఈరాయప్ప మహరాజ్, శమీశంకర్, నారాయణ, ప్రకాష్, నాని, శివ పాల్గొన్నారు.

రేషన్ డీలర్ ఎస్సీ, బీసీలకే ఇవ్వాలి



బోధన్: ఎడపల్లి మండలంలోని ధర్మారం రేషన్ డీలర్ పోస్టును ఎస్సీ లేదా బీసీ సామాజిక వర్గానికి చెందిన నిరుద్యోగ యువతకు కెటాయించాలని కోరారు. ఈమేరకు వారు శనివారం బోధన్ ఆర్డీవో కార్యాలయ అధికారికి వినతిపత్రం అందించారు. ఈ రెండు సామాజిక వర్గాల్లో ఎవరికి కెటాయించిన అభ్యంతరం లేదన్నారు. ఓసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి కేటాయించడంపై అభ్యంతరం తెలిపారు.

'చెట్ల'ను తొలగించాలి

బోధన్: ఎడపల్లి మండలంలోని జాన్కంపేట లోగల రాజీవ్‌నగర్ కాలనీలో ప్రాణాంతక వ్యాధులకు కారకమైన కోనో కార్పస్ చెట్లను తక్షణమే తొలగించాలని కాలనీవాసులు కోరారు. ఈమేరకు వారు శనివారం గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రేందాస్‌కు వినతిపత్రం అందించారు.

బిల్లులు రాక.. పనులు సాగక

- వెల్కటూర్‌లో నిలిచిన హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులు
- నిధులు రాక పనులను అర్ధంతరంగా నిలిపివేసిన కాంట్రాక్టర్
- పట్టించుకోని అధికారులు



అసంపూర్తిగా ఉన్న హెల్త్ సబ్‌సెంటర్ భవనం

బాల్కొండ: మెండోరా మండలం వెల్కటూర్ గ్రామంలో నిర్మిస్తున్న హెల్త్ సబ్‌సెంటర్ భవనం ఎప్పుడు పూర్తవుతుందోనని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. భవనం పూర్తయితే గ్రామస్తులకు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందుతాయనుకుంటే అసంపూర్తి పనులతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొంటున్నారు.

నిధులు కేటాయించారు.. మంజూరు మరిచారు..

గ్రామంలో 2023లో గత ప్రభుత్వం హెల్త్ సబ్‌సెంటర్ కోసం రూ. 20లక్షల నిధులు కేటాయించింది. ఈక్రమంలో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ అదే సంవత్సరం పనులను ప్రారంభించారు. ఎన్నికల వేళ కావడంతో నిధులు రాకున్న నేరుగా స్లాబ్ వేశారు. అంతే పనులు నిలిపివేసి, అటువైపు కన్నెత్తి చూడటం లేదు. ఇప్పటివరకు ఒక్క బిల్లు కూడ కాంట్రాక్టర్‌కు రాకపోవడమే కారణమంటున్నారు సంబంధిత అధికారులు. టెండర్ ప్రక్రియా ద్వారానే పనులను అప్పగించారు. బిల్లులు అందించకపోవడంతో సంబంధిత అధికారులు కూడ కాంట్రాక్టర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

భవనం పూర్తయితే ఎంతో మేలు..

మెండోరా పీహెచ్‌సీ పరిధిలోనే వెల్కటూర్ గ్రామం వస్తుంది. మెండోరా, ఏర్గట్ల మండలాలకు సరిహద్దు గ్రామంగా వెల్కటూర్ ఉంది. వైద్యం కోసం ఇక్కడి ప్రజలు మెండోరా వరకు వెళ్లాలంటే ఇబ్బంది ఉంటుంది. హెల్త్‌సబ్ సెంటర్ (పల్లె దవాఖాన) పనులు పూర్తయితే గ్రామస్తులకు ఇక్కడే వైద్య సేవలు సకాలంలో అందే అవకాశం ఉంది. కానీ పనులు 9నెలలుగా ముందుకు సాగడం లేదు. సకాలంలో వైద్య సేవలు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇన్నాళ్లు అద్దె భవనంలో పల్లె దవాఖానాను నిర్వహించారు. పాలకులు స్పందించి నిధులు విడుదలయ్యేలా చర్యలు తీసుకుంటే పనులు పునఃప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పనులు ప్రారంభించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం..

వెల్కటూర్‌లో నిర్మిస్తున్న హెల్త్ సబ్‌సెంటర్ నిర్మాణ పనులు బిల్లులు రాక నిలిచి పోయాయి. బిల్లులు అందడం లేదని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. బిల్లులు మంజూరు కాగానే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం.

– షరీఫ్, పంచాయతీ రాజ్ ఏఈ, బాల్కొండ

బాలికల విద్యకు అధిక ప్రాధాన్యత



ఎడపల్లిలో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



తాడ్‌బిలోలిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి
- ఎడపల్లి మండల కేంద్రంలోని గురుకుల బాలికల పాఠశాల పరిశీలన

బోధన్: రాష్ట్ర ప్రభుత్వం బాలికల విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలను శనివారం ఎమ్మెల్యే సందర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థినులతో మాట్లాడి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రూ. 60లక్షలతో నిర్మించనున్న నూతన భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించి ఉత్తీర్ణత శాతం పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. సౌకర్యాల కోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. నాయకులు పులిశ్రీనివాస్,రాంమోహన్, గడుగు గంగాధర్, రత్నాకర్,శ్రీనివాస్ ఉన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

రెంజల్(బోధన్): సీజనల్ వ్యాధులు సక్రమించకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సూచించారు. మండలంలోని నీలా, తాడ్‌బిలోలి గ్రామాలను శనివారం ఆయన సందర్శించారు. పరిసరాల శుభ్రత, ఫ్రైడే డ్రైడేలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీపై రైతులు ఆందోళన చెందవద్దని, అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని తెలిపారు. అలీసాగర్ ఎత్తిపోతల ద్వార ఆయకట్టుకు సాగు నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. రైతులు సాగునీటిని సక్రమంగా వినియోగించుకోవాలన్నా రు. స్థానికుల సమస్యలు విన్న ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి నివేదికలను తయారు చేసి తనకు అందించాలని అధికారులకు ఆదేశించారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి..

బోధన్‌టౌన్(బోధన్): రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని, అన్ని శాఖ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. పట్టణ శివారులో నర్సింగ్ పాఠశాల భవన నిర్మాణం కోసం స్థలాన్ని శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం పట్టణంలోని ఇరిగేషన్ శాఖ అతిథి గృహంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. బోధన్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన భూములు కబ్జాకు గురయ్యాయని తన దృష్టికి వచ్చిందని, కబ్జాలను తొలగించి, వినియోగంలోకి తీసుకువచ్చేలా ఆలోచన చేయాలని ఉర్దూ అకాడామీ చైర్మన్ తాహెర్‌బిన్ హూందాన్‌కు సూచించారు. డీసీసీ డెలిగెట్ గంగాశంకర్, పట్టణ అధ్యక్షులు పాషా మోయినొద్దిన్, కౌన్సిలర్ శరత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడాలి



విజేతలకు బహుమతులను అందజేస్తున్న ఏడీసీపీ బస్వారెడ్డి

పెర్కిట్(ఆర్మూర్): విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవడానికి చిన్ననాటి నుంచే లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి కృషి చేయాలని అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బస్వారెడ్డి సూచించారు. ఆర్మూర్ మండలం చేపూర్ క్షత్రియ పాఠశాలలో నిర్వహిస్తున్న ఆర్మూర్ మండల అంతర పాఠశాలల క్రీడలు శనివారం ముగిశాయి. కార్యక్రమానికి బస్వారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోటీల్లో ఓటమి చెందిన వారు నిరుత్సాహ పడకుండా గెలిచిన వారిని స్ఫూర్తిగా తీసుకుని గెలవడానికి కృషి చేయాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. తహసీల్దార్ గజానన్, ఎంఈవో రాజ గంగారాం, క్రీడల కన్వీనర్ చేతన కుమారి, కో కన్వీనర్ లక్ష్మీనర్సింహ స్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శి బ్రిజేష్, క్షత్రియ విద్యా సంస్థల కోశాధికారి అల్జాపూర్ గంగాధర్, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

తాగునీటి కోసం నిధుల కేటాయింపు



బోధన్‌టౌన్(బోధన్): పట్టణ మున్సిపల్ పరిధిలో తాగునీటి కోసం ప్రత్యేక నిధులు రూ. 45లక్షలు, 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.50లక్షలు కేటాయించామని మున్సిపాలిటీ చైర్‌పర్సన్ తూము పద్మా శరత్‌రెడ్డి తెలిపారు. బోధన్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. సర్వసభ్య సమావేశంలో 26 ఎజెండా అంశాలు ఉండగా, అదనంగా 11 అంశాలను పొందుపరిచామని, మొత్తం 37 ఎజెండా అంశాలను సభ్యులు ఆమోదించారని తెలిపారు. సమావే శంలో కమిషనర్ వెంకట నారాయణ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదును జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ఆర్మూర్: బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కన్వీనర్ పుప్పాల శివరాజ్ అన్నారు. ఆర్మూర్‌లో శనివారం బీజేపీ శక్తికేంద్రం ఇన్‌చార్జి పోల్కం వేణు ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ నెల రెండో తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆన్‌లైన్లో పార్టీ సభ్యత్వం తీసుకొని కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. పార్టీ నాయకులు అధిక సభ్యత్వాలు చేపించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కృష్ణగౌడ్, శశాంత్, శివరామ్‌రెడ్డి పాల్గొన్నారు.

పంట రుణాల అందజేత



అలూర్ సొసైటీలో రైతులకు పంట రుణాలను అందజేస్తున్న చైర్మన్ తంబూర్ శ్రీనివాస్

పెర్కిట్(ఆర్మూర్): అలూర్ సొసైటీ పరిధిలోని రైతులకు శనివారం సొసైటీ చైర్మన్ తంబూర్ శ్రీనివాస్ కొత్త పంట రుణాలను అందజేశారు. 37మంది రైతులకు రూ.39లక్షల 38వేల రుణాలు మంజూరు కాగా, చెక్కులను చైర్మన్ రైతులకు అందజేశారు.



రామన్నపేట్ సొసైటీలో..

వైస్ చైర్మన్ చేపూర్ రాజేశ్వర్, డైరెక్టర్లు బార్ల సంతోష్, క్లెలం సాయారెడ్డి, ఇంగు గోవర్ధన్, క్లెలం బోజారెడ్డి, ఆరె రాజేశ్వర్, ప్రమోద్‌కుమార్, కార్యదర్శి తొర్తి మల్లేష్ పాల్గొన్నారు.

వేల్పూర్: మండలంలోని రామన్నపేట్ సొసైటీలో 26మంది రైతులకు శనివారం రూ. 23,73,500 పంట రుణాలను సొసైటి చైర్మన్ మోహన్‌రెడ్డి అందజేశారు. వైస్‌చైర్మన్ గడ్డం మల్లేష్, డైరెక్టర్లు ఉన్నారు.

దివ్యాంగులకు ప్రత్యేక పథకం ప్రకటించాలి



బోధన్: దివ్యాంగుల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు నెలసరి పింఛన్ రూ. 6వేలు వెంటనే చెల్లించాలన్నారు. తమ సమస్యల పరిష్కారానికి దివ్యాంగులు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపం శనివారం వేదిక జిల్లా మూడవ మహాసభలు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. దివ్యాంగుల కుటుంబాలు దుర్భర పరిస్థితిలో ఉన్నాయని, ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బస్వరాజు మాట్లాడుతూ.. దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీల భర్తీకి ప్రత్యేక జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. నాయకులు రమేష్‌బాబు, గంగాధర్ అప్ప, సిర్ప లింగం, యేశాల గంగాధర్, కవిత, గైని రాములు, రాంపటేల్, షేక్ నజీర్, సాయమ్మ, నాగమణి, లక్ష్మణ్, గోపాల్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

- ముగిసిన అఖండ శివనామ సప్తాహం



కోటగిరి (రుద్రూర్): మండల కేంద్రంలోని అభయ బస్వేశ్వర ఆలయంలో గత వారం రోజులుగా కొనసాగుతున్న అఖండ శివనామ సప్తాహం కార్యక్రమం శనివారం ముగిసింది. ఈసందర్భంగా నిర్వాహకులు ఆలయంలో అన్నదానం ఏర్పాటు చేశారు. కీర్తనకారులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.

- లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



బోధన్: మండలంలోని జాన్కంపేట లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీసంఖ్యలో తరలి వచ్చారు. అంతకు ముందు భక్తులు అష్టముఖి కోనేరులో స్నానాలు ఆచరించి, స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రాంగణంలో అన్నదానం చేశారు.

కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందించాలి



ఆర్మూర్: అర్హులకు కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కమలాపురం రాజన్న డిమాండ్ చేశారు. ఆర్మూర్‌లోని ప్రాంతీయ కార్యాలయంలో శనివారం దళిత హక్కుల పోరాట సమితి నాయకుల సమావేశం నిర్వహించారు. డివిజన్ కన్వీనర్ మా దరి నరేష్ మాట్లాడుతూ.. ఆత్మ బలిదానాలతో పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేషన్‌లలో రుణాల జాడే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా యువతకు రుణాలు అందించి ఆదుకోవాలని కోరారు. నాయకులు రమేష్ నాయక్ , శ్రీనివాస్, నాగం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ కార్నర్..

వాహనం చోరీ

నవీపేట: మండల కేంద్రంలో శనివారం జరిగిన మేకల సంతకు వచ్చిన మినీ ట్రాలీ చోరీకి గురైనట్లు ఎస్సై వినయ్ తెలిపారు. రోడ్డుపై నిలిపిన వాహనాన్ని గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లాడని పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

యువతి అదృశ్యం

నవీపేట: మండలంలోని పాల్దా గ్రామానికి చెందిన ఓ యువతి అదృశ్యమైనట్లు ఎస్సై వినయ్ శనివారం తెలిపారు. 15 రోజుల కిందట హైదరాబాద్‌లో ఉద్యోగం కోసం వెళ్లిన యువతి ఫోన్ పనిచేయడం లేదన్నారు. ఎంత వెతికినా ఆమె ఆచూకీ లభ్యం కాలేదన్నారు. యువతి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నిందితుడి రిమాండ్

బోధన్: ఎడపల్లి మండలంలోని పలు చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి రాగి తీగల చోరీకి పాల్పడిన నిందితుడు కుతాడి లింగం అలియాస్ ఎరుకల లింగంను శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఎస్సై వంశీ కృష్ణారెడ్డి తెలిపారు. నిందితుడు దొంగలించిన రాగి తీగలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం



బోధన్: ఎడపల్లి మండలంలోని జాన్కంపేట గ్రామ శివారులో శనివారం బోధన్ ఆర్టీసీ డిపో బస్సు నిజామాబాద్ నుంచి బోధన్ వస్తుండగా డివైడర్ పైకి దూసుకుపోయింది. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరుగలేదు. ఆకస్మిక ఘటనతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు.

స్వర్ణామృత ప్రాశన మందు పంపిణీ


నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని కేదారీశ్వరఆశ్రమంలో శనివారం ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగిరాములు మహారాజ్ ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు స్వర్ణామృత ప్రాశన మందు పంపిణీ చేశారు. పదిహేను సంవత్సరాల లోపు పిల్లలకు మందును వేసినట్లు వారు తెలిపారు.

పాఠశాలకు ఫర్నిచర్ వితరణ



వేల్పూర్: మండలంలోని మోతె ఉన్నత పాఠశాలకు శనివారం అక్లూర్‌కు చెందిన పూర్వ విద్యార్థి జిన్న ప్రభాకర్ ఫర్నిచర్ వితరణ చేశారు. హెచ్ఎం వైద్య గణేష్, నర్సింహారావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	డిమోంటి కాలనీ (తెలుగు) - 10.00. 7.35. మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 1.05. తంగలాన్ (తెలుగు) 4.15. స్త్రీట్-2 (హిందీ) 10.40
స్క్రీన్-2 –	సరిపోదా శనివారం (తెలుగు)- 11.30. 3.00. 6.00. 10.00
స్క్రీన్-3 –	ఆయ్ (తెలుగు) - 12.05. కమిటీ కుర్రోళ్లు (తెలుగు) - 3.10. 9.30
స్క్రీన్-4 –	సరిపోదా శనివారం (తెలుగు)- 11.00. 2.30. 6.00. 9.30

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతాఏషియన్) నిజామాబాద్

స్క్రీన్-1	ఆయ్ (తెలుగు) - 10.20. 4.20. 10.30 తంగలాన్ (తెలుగు) 1.20. 7.20
స్క్రీన్-2	డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 10.25. 10.20. స్త్రీట్-2 (హిందీ) - 1.30. కమిటీ కుర్రోళ్లు (తెలుగు)-4.30 మారుతీనగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 7.30
స్క్రీన్-3	స్త్రీట్-2 (హిందీ) - 10.20. 10.20. మారుతీనగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 1.20. డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 4.20. డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) 7.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్) నిజామాబాద్

స్క్రీన్-1	స్త్రీట్-2 (హిందీ) -10.00. 4.30. 10.50. కమిటీ కుర్రోళ్లు (తెలుగు) - 1.15. 7.45
స్క్రీన్-2	ఏలియన్ రోములస్ (తెలుగు) - 10.15. ఆయ్ - 1.00. తంగలాన్ - 4.05. స్త్రీట్ -2 (హిందీ) - 7.25. మారుతీనగర్ సుబ్రహ్మణ్యం - 10.40
స్క్రీన్-3	డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 10.20. 4.40. 10.30. స్త్రీట్-2 (హిందీ) - 1.25. ఏలియన్ రోములస్ (ఇంగ్లీష్) - 7.45
స్క్రీన్ -4	వెడింగ్ డైరీస్ (తెలుగు)-10.55. మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 1.35. 7.40. రేవు (తెలుగు)-4.45. ఇంద్ర (తెలుగు) - 10.50
దేవి	తంగలాన్ (తెలుగు)
నటరాజ్	కమిటీ కుర్రోళ్లు (తెలుగు)
విజయ్	మిస్టర్ బచ్చన్ (తెలుగు)
లలితామహల్	డబుల్‌ఇస్మార్ట్ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,600	వెండి (కిలో)	90,500
22 క్యారెట్స్	68,635		

– నిజామాబాద్ బిజినెస్

సంక్షిప్తం

ఘనంగా ఫ్లవర్స్‌డే

పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి లిల్లిపుట్ పాఠశాలలో శనివారం ఫ్లవర్స్‌డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు తమ తరగతి గదులను వివిద రకాల పూలతో అలంకరించారు. కరస్పాండెంట్ రామకృష్ణ, ప్రిన్సిపల్ దాసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గర్భిణులకు అవగాహన

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్‌లోని శ్రీలత ఆస్పత్రిలో శనివారం గర్భిణులకు మాతృత్వానికి సంభందించిన అపోహలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వైద్యురాలు శ్రీలత మాట్లాడుతూ.. గర్భాధారణపై పలు సలహాలు, సూచనలు చేశారు. ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కౌమారదశ మార్పులపై..

వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థినులకు కౌమారదశలో వచ్చే మార్పులపై వర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంస్థ కోఆర్డినేటర్ రాజు, కమ్యూనిటి కోఆర్డినేటర్ లావణ్య, హెచ్ఎం రమేశ్ పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సన్మానం



నవీపేట: మండలకేంద్రంలో శనివారం పదవీ విరమణ పొందిన నవీపేట తహసీల్దార్ మున్నూర్ నా రాయణ దంపతులను రెవెన్యూ ఉద్యోగులు సన్మానించారు. కార్యక్రమంలో నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. అంకిత భావంతో పని చేస్తే మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. ఎంపీడీవో నాగనాథ్, డీటీ తెలంగాణ్‌రావ్, గిర్దావర్ నరేష్, తెడ్డు పోశెట్టి, భూంరెడ్డి, లక్ష్మణ్‌రాజ్ పాల్గొన్నారు.

బోధన్‌లో..



బోధన్: పట్టణంలోని తట్టికోట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు శ్రీనివాసరావును సిబ్బంది సన్మానించారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ధర్మేందర్,శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, మండల ప్రతినిధులు సలీం, కిషోర్, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో..



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ హెడ్ పోస్టాఫీస్‌లో శనివారం పదవీవిరమణ పొందిన క్లర్క్ భూమన్నను సిబ్బంది సన్మానించారు. హెడ్ పోస్ట్‌మాస్టర్ కిషన్‌నాయక్, సిబ్బంది ఉన్నారు.